# స్వాతంత్ర్య సంబురం


పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఎగురవేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

జిల్లా వ్యాప్తంగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గనులు, యూనియన్ల కార్యాలయాలు, పార్టీ ఆఫీసులు, స్వచ్ఛంద సంఘాలు, కార్యాలయాల్లో నాయకులు, పాటు వాడవాడలా మువ్వన్నెలా జెండాను ఎగురవేశారు. కోర్టుల్లో జడ్జిలు, ఠాణాల్లో సీఐలు, ఎస్‌ఐలు, మండల కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, మున్సిపాలిటీలు, పీఏసీఎస్‌లలో చైర్మన్లు, పంచాయతీల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగువేశారు. అమరవీరులను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహనీయుల వేషధారణలో విద్యార్థులు పలు వీధుల గుండా ప్రభాత ర్యాలీలు తీశారు. ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ప్రశంసాపత్రాలు అందజేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- మహనీయులకు ఘన నివాళులు
- విద్యార్థుల ప్రభాత భేరి
- పాఠశాలల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


జూలపల్లి : ఒకే చోట ఎగుర వేసిన మూడు పతాకాలు

- పెద్దపల్లి జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జిల్లా జడ్జి డాక్టర్ డీ హేమంత్‌కుమార్, పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో డీసీపీ డాక్టర్ చేతన, నంది మేడారం సివిల్ సబ్ కోర్టులో జడ్జి సచిన్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో గంగయ్య, ఫౌండర్, పెద్దపల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, ట్రినిటీ విద్యాసంస్థల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. గాయత్రి విద్యాసంస్థల్లో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, క్రిసెంట్ విద్యాసంస్థల్లో చైర్మన్ అయాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు.
- సింగరేణిలో ఆర్జీ-1లో జీఎం లలిత్ కుమార్, ఆర్జీ-2లో జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు, ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు, రామగుండం కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని అదనపు జిల్లా, మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు, మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌లలో మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ, ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు, రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ప్లాంటు ఎస్ఈ పీ విజేందర్, ఆర్ఎఫ్‌సీఎల్ లో సీఈవో అలోక్ సింఘాల్, గోదావరిఖనిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రామగుండం కార్పొరేషన్‌లో మేయర్ అనిల్ కుమార్, యూనియన్ కార్యాలయాల్లో కార్మిక సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగువేశారు.

**ఉత్తమ ఉద్యోగులకు సన్మానం**

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఆర్జీ-1లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన 9మందిని జీఎం సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 నుంచి ఫిట్టర్ అయిరెడ్డి సంపత్ రెడ్డి, మెకానిక్ ఫోర్‌మెన్ జల్లి వెంకటేశ్, కన్వేయర్ ఆపరేటర్ సంకే రాజయ్య, వకీలుపల్లి ఉద్యోగులు సెటిల్ కార్ ఆపరేటర్ కూచిపూడి రాం బాబు, టెండాల్ సూపర్‌వైజర్ మెడగొని బుచ్చిరాజంలను ఆర్జీ-2 జీఎం సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆర్జీ-3,ఏపీఏ జీఎంలు ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

**ఒకే చోట మూడు పతాకాలు**

- జూలపల్లిలో ఒకే భవనంలో సింగిల్ విండో, వ్యవసాయ శాఖ, గ్రంథాలయం శాఖ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ వేర్వేరుగా మూడు పతాకాలు ఎగుర వేశారు.

**సేవా కార్యక్రమాలు**

- ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు రూ.5వేలు హెచ్‌ఎం ఛాయాదేవికి అందజేశారు.
- సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు డప్పు కళాకారుడు కనకం శంకర్ తన సొంత ఖర్చులతో 250 నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు.


పెద్దపల్లి : జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఫర్టిలైజర్‌సిటీ : కమిషనరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న డీసీపీ, పోలీసు ఉన్నతాధికారులు


మంథని: ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు


పెద్దపల్లి టౌన్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


పాలకుర్తి : యూనివర్సల్ పాఠశాలలో జాతీయనాయకుల వేషధారణలో చిన్నారులు


గోదావరిఖని : జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్జీ-1 జీఎం


పెద్దపల్లి : వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


జ్యోతినగర్ : విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

నమస్తే తెలంగాణ
CLASSIFIED
PLOT FOR SALE



★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


ధర్మారం : జెండా వందనం చేస్తున్న జడ్జి


కోల్‌సిటీ : జెండా ఎగురవేస్తున్న మేయర్


సుల్తానాబాద్‌రూరల్ : జెండా ఎగువేస్తున్న జడ్జి


యైటింక్లయిన్ కాలనీ : జెండా ఎగురవేస్తున్న మిర్యాల


రామగిరి : జెండాను వందనం చేస్తున్న జీఎంలు


ఓదెల: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ యాకన్న

## ఔట్ సోర్సింగ్ డ్రైవర్ ఆత్మహత్యా యత్నం

కోల్‌సిటీ, ఆగస్టు 15: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో అలజడి నెలకొంది. ఓ సెక్షన్ అధికారి వేధింపులు భరించలేక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన సంచలనం రేపింది. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో నగర పాలక మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌లు జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగిస్తుండగా, అక్కడకి కన్నెపల్లి విజయ్ అనే ట్రాలీ డ్రైవర్ చేరుకొని ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. గమనించిన అధికారులు, కార్పొరేటర్లు అప్రమత్తమై అతని నుంచి అగ్గిపెట్టె తీసుకొన్నారు. మరికొద్ది సేపటికి మళ్లీ అగ్గిపెట్టెతో వచ్చిన విజయ్ మరోసారి నిప్పంటించుకునే ప్రయత్నం చేయగా, అతనిపై నీళ్లు పోసి అడ్డుకున్నారు. శానిటేషన్ విభాగంలో డీజిల్ సెక్షన్ బాధ్యతలు చూసుకుంటున్న హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కొద్ది రోజులుగా తనకు విధులు అప్పగించడం లేదని, ఒకవేళ అడిగితే తన ట్రాలీ గాకుండా మరో వాహనం ఇస్తున్నాడనీ, తనపై కక్షపూరితంగా వేధింపులకు గురి చేస్తున్నాడని వాపోయాడు. ఘటనపై కమిషనర్ శ్రీకాంత్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకొని ఆత్మహత్యాయత్నాన్ని భగ్నం చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ ఇచ్చారు.

## వలస కార్మికుడు మృతి

సుల్తానాబాద్ రూరల్, అగస్టు 15: సుల్తానాబాద్ పరిధిలోని గొల్లపల్లి సమీపంలోని గోదాంలో పని చేస్తున్న హమాలీ వలస కార్మికుడు మృతి చెందాడు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిహార్‌కు చెందిన కార్మికుడు నితో కుమార్ సదా (20) మూడు నెలలుగా గోదాములో పని చేస్తున్నాడు. ఈ నెల 14న రాత్రి గోదాములో ఉన్న బియ్యం లోడుతో ఉన్న లారీ పైకి ఎక్కి బియ్యం బస్తాలపై నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. బలంగా దెబ్బలు తగలడంతో సిబ్బంది వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. అక్కడి నుంచి కరీంనగర్‌కు తీసుకెళ్లారు. వైద్యులు సూచన మేరకు గురువారం ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రామగుండం బల్దియాలో డీజిల్ కుంభకోణం

### జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విచారణ

కోల్‌సిటీ, ఆగస్టు 15: రామగుండం నగర పాలక సంస్థలో అనేక కుంభకోణాలు యథేచ్ఛగా సాగుతున్నా... ఎవరూ బయటపడటం లేదు. ఇందులో డీజిల్ కుంభకోణం ఈ మధ్య తారాస్థాయికి చేరుకుంది. పారిశుధ్య విభాగంలోని వాహనాల్లో డీజిల్ తీసి బయట దుకాణాలకు జారగొడుతున్నారు. ఈ విభాగం సెక్షన్ అధికారిపై ఇప్పటికే అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ ప్రోద్భలంతో ఆడింది ఆట పాడింది పాటగా సాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అవకతవకలపై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గతంలో ఆరా తీయగా, ఆయన్ను సైతం తప్పుదోవ పట్టించినట్లు తెలుస్తోంది. పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల నాయకులు కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినా చర్యలు మాత్రం కానరావడం లేదు. రెండు రోజుల క్రితం ఓ ట్రాలీ నుంచి డీజిల్ తీసి గోదావరిఖని రమేశ్ నగర్‌లోని ఓ దుకాణంలో విక్రయించిన ఘటన వెలుగుచూసినప్పటికీ బాధ్యులపై ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. డీజిల్ చోరీ జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా వెళ్లడంతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. దీనితో ఆ ట్రాలీ వాహనంపై ఆరోపజు పని చేసిన డ్రైవర్, హెల్పర్‌ను పిలిపించి కమిషనర్ విచారించినట్లు సమాచారం. ఈ విషయమై కమిషనర్‌ను వివరణ కోరగా, అందుబాటులోకి రావడం లేదు.

## మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

ధర్మారం,ఆగస్టు15: ధర్మారం మండలం కొత్తూరుకు చెందిన ఎన్‌ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ జన్మదినం సందర్భంగా దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి హాజరయ్యారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.150 మంది మహిళలకు చీరలు,10 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 25 మంది చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి,ఆర్‌సీ రాజేందర్, సందనవేని మహేందర్ యాదవ్, ఎలుక రాజు, కట్ట రమేష్, ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు, జంగ మహేందర్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. కొత్తూరు గ్రామంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ప్రశంసా పత్రాలు అందించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ డాక్టర్ చేతన, అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, అరుణశ్రీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

- పెద్దపల్లి, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి:



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి, ఏసీపీ కృష్ణ, అధికారులు



## యువకుడి ఆత్మహత్య

ముత్తారం, ఆగస్టు 15: పారుపల్లికి చెందిన తగరపు వినోద్ (19) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తగరపు లక్ష్మి, లింగయ్య దంపతులకు ఐదుగురి సంతానం కాగా చివరి వాడు వినోద్. ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడికి వివాహం చేశారు. వివాహానికి చేసిన అప్పులు, తన తండ్రి భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తుండడంతో ఆ అప్పులు మొత్తం రూ. 5 లక్షల అప్పు అయ్యింది. కుటుంబంపై అప్పుల భారం పడడంతో తరుచూ కుటుంబ సభ్యులు అప్పులు ఎలా కట్టాలో అనే విషయం చర్చించుకుంటున్న తరుణంలో మనస్తాపానికి గురైన వినోద్ జూలై 27న ఇంట్లో ఎవరూ లేనిసమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోరకు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ తరలించగా చికిత్స పొందుతునన్నాడు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేశ్ తెలిపారు.

## ఇసుక లారీ పట్టివేత

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 15: ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు గురువారం పట్టుకున్నారు. వివరాలిలా ఉనాయి. ఇసుక అక్రమంగా తరలిస్తున్నా రనే సమాచారం మేరకు గర్రెపల్లి వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టుబడగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతు. ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలను తీసుకుంటామని స్పష్టం చేశారు.